క్లుప్తంగా

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ సీతారాం

కందుకూరు: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రివచ్చని సీఐ సీతారామ్ అన్నారు. శనివారం మండల పరిధి నేదునూరు చౌరస్తా వద్ద మాజీ వైస్ ఎంపీపీ జి.శమంత తన సొంత నిధులు రూ.45వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నేరాలు జరిగినా వెంటనే నిందితులను గుర్తించడానికి కెమరాలు దోహదపడతాయన్నారు. అన్ని గ్రామాలు, కూడళ్ల వద్ద కెమెరాలను ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎ.పుష్పదర్శన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.పాండురంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొర్ర సురేష్, నాయ కులు బాబు, మంజుల, జి.సంజీవరెడ్డి, ఎ.న ర్సింహ, అజారుద్దీన్, ఫైజుద్దీన్, రవి, రాఘవేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, భిక్షపతి, పోలీసు సిబ్బంది మల్లేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌బాగ్‌లో ఎమ్మెల్యే బలాల పర్యటన

మలక్‌పేట: మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల శనివారం అక్బర్‌బాగ్‌లో పర్యటించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు పర్యవేక్షించారు. గవర్నమెంట్ ప్రెస్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా ధ్వంసమైన తాగునీటి పైపులైన్‌ను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం, పైపులైన్ మరమ్మతులపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట డీజీఎం హస్మత్ అలీ, ప్రాజెక్టు అధికారులు ఉన్నారు.

ఎస్సైగా పదోన్నతి

మలక్‌పేట: మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న మురావత్ తేజ్‌నాయక్ ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ తేజ్‌నాయక్‌కు స్టార్ ధరింపజేసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెపారు. 1990 బ్యాచ్‌కు చెందిన తేజ్‌నాయక్ నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా మొదటిసారి విధుల్లో చేరారు. అంబర్‌పేట, మీర్‌చౌక్, నాంపల్లి, స్పెషల్ బ్రాంచ్, ఫిల్మ్‌నగర్ పీఎస్‌లలో పని చేశారు. 2018లో ఏఎస్సైగా ఆయన పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్సైలు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రహదారుల సుందరీకరణకు ప్రాధాన్యం

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లోని ప్రధాన అంతర్గత రహదారులు అన్నింటినీ సుందరీకరించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ కాలనీలో నిర్మించనున్న నూతన సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఐఎస్‌సదన్‌లోని పలు ప్రాంతాల్లో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల్లో పైప్ లైన్ పనులు పూర్తయిన తర్వాత సీసీ రోడ్డు పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ శిరీష, ప్రశాంత్, విశాల్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అందాల పోటీలతో రాష్ట్ర పరువు తీశారు

నాగోలు: అందాల పోటీల పేరుతో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువు తీశారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన హడావుడి మొత్తం ఇప్పుడు మరో మలుపు తిరిగిందని, హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ సంచలన వ్యాఖ్యలు చేశారన్నారు. మధ్య వయసు ఉన్న పురుషులను ఆనందపెట్టాలని తమపై ఒత్తిడి తీసుకువచ్చారని తమను వేశ్యలా చూశారంటూ ఆమె అసహనం వ్యక్తం చేస్తూ పోటీల నుంచి మధ్యలోనే తప్పుకుని స్వదేశానికి వెళ్లిపోయారన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మిస్ వరల్డ్ పోటీల్లో ఇలాంటి ఘటనలు జరగడం.. అది కూడా మన రాష్ట్రంలో జరిగినప్పుడే తెరపైకి రావడం ప్రభుత్వం, నిర్వాహకుల తీరుపై అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ప్రపంచ దేశాల నుంచి పోటీల కోసం వచ్చిన యువతులతో అసభ్యంగా ప్రవర్తించిన వారు వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దర్జాగా.. దందా

రెచ్చిపోతున్న మట్టిమాఫియా

- సర్కారు భూముల్లో అక్రమంగా తవ్వకాలు
- టిప్పర్లలో తరలింపు
- పట్టించుకోని అధికార యంత్రాంగం



రావిర్యాల చిన్నకంచెలో మట్టి తవ్వకాలు జరిపిన ప్రదేశం

తుక్కుగూడ: జోరుగా యథేచ్ఛగా అక్రమ మట్టిదందా సాగుతోంది. మున్సిపాలిటీలోని రావిర్యాల రెవిన్యూ పరిధి చిన్నకంచె, కలెక్టర్ కార్యాలయం వెనుక ప్రభుత్వ భూమిలో చాలాకాలంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా కలెక్టరేట్ వద్ద సర్వే నంబర్ 289లోని భూమిని.. ప్రభుత్వం ఎలాక్ట్రానిక్ సిటీకి కేటాయించగా.. అందులో నుంచే మట్టిమాఫియా ఇష్టానుసారంగా మట్టి, మొరంను దర్జాగా కొల్లగొడుతూ.. వేలాది టిప్పర్లలో తరలించి సొమ్ముచేసుకుంటోంది.

ఒక్కో టిప్పర్‌కు రూ.6,500

తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో విల్లాలు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో మట్టికి డిమాండ్ అధికంగా ఉంది. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు సర్కారు భూములను లక్ష్యంగా చేసుకొని రాత్రి వేళలో అందినకాడికి మట్టిని తోడేస్తున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.5 వేల నుంచి రూ.6,500 వరకు విక్రయిస్తూ.. నిత్యం వందల టిప్పర్లలో తరలిస్తున్నారు. మట్టిని బట్టి ధర పెంచుతూ రూ.లక్షలు కొల్లగొడుతున్నారు.

సర్కారు భూమిలో..

హైవే రోడ్డు పక్కన, సర్కారు భూమిలో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా.. రెవిన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం మహేశ్వరం, కందుకూరు మండలంలో ఎస్‌ఓటీ అధికారులు మట్టి మాఫియా పై దాడులు చేశారు. కానీ తుక్కుగూడ కేంద్రాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యాపారం వేనుక రాజకీయ నాయకులతో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం. పాత నేరస్తులే దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను నియత్రించి, సర్కారు భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

> **చర్యలు తీసుకుంటాం**
>
> మట్టి తవ్వకాలు చట్ట రీత్యా నేరం. మట్టి మాఫియాను నివారించడానికి రెవిన్యూ సిబ్బందితో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తాం. నిఘా పటిష్టం చేస్తాం. అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.
>
> – సైదులు తహసీల్దార్, మహేశ్వరం

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి



ఎర్రకుంట రహదారిని పరిశీలిస్తున్న భాస్కర్‌రెడ్డి, కో–ఆర్డినేటర్లు

పహాడీషరీఫ్: ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యమని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం జల్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని ఎర్రకుంటలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. రోడ్డు సమస్య, అధ్వానంగా ఉన్న మురుగు కాల్వను పరిశీలించారు. ఎర్రకుంట పెట్రోల్ బంక్ నుంచి ఫింక్ ప్యాలెస్ వరకు దెబ్బతిన్న రోడ్డు మరమ్మతుల విషయమై ఇప్పటికే మంత్రి శ్రీధర్‌బాబు, పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.47లక్షలు మంజూరై, టెక్నికల్ అనుమతులు కూడా లభించాయని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిలాల్ మజీద్ నుంచి డ్రైనేజీ పైప్ లైన్‌తో పాటు ఉమర్ ఫారూఖీ మజీద్ వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణంతో శ్రీశైలం, ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు దూసుకెళ్తుందన్నారు. అంతకుముందు కమిషనర్ వెంకట్రామ్‌కు మురుగునీటి సమస్యను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కో–ఆర్డినేటర్లు షేక్ జహంగీరుద్దీన్, తయ్యబ్ దయానీ, నాయకులు అబ్దుల్ రవూఫ్, అంజద్‌ఖాన్, షాకీర్, బుడుమాల యాదగిరి, మస్న రవికుమార్, యూసుఫ్ ఖాద్రీ, భారీ, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్



మాట్లాడుతున్న కేఎల్లార్

తుక్కుగూడ: పార్టీ శ్రేణులు ప్రజల మధ్య ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ సూచించారు. శనివారం మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల మధ్య ఉండి, పార్టీని బలోపేతం చేసిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం అర్హులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంతో దేశంలో బీజేపీ చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కృష్ణానాయక్, బడంగ్‌పేట మాజీ మేయర్ చిగురింత పారిజాత, మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కల సాకారం చేయడమే లక్ష్యం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- కాంగ్రెస్ నాయకులు
- పలువురికి మంజూరు పత్రాల అందజేత



మహేశ్వరం: ఉప్పుగడ్డ తండాలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు

మహేశ్వరం: నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నేనావత్ ఈశ్వర్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ అన్నారు. శనివారం మండల పరిధి ఉప్పుగడ్డ తండాలో 23 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటనే సంక్షేమం, అభివృద్ధికి చిరునామా అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు, బీసీ,ఓసీలకు రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందించనుందన్నారు. ఇందిరా గాంధీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పేదలకు భూములు పంపిణీ, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు జరిగిందని గుర్తుచేశారు.

మోసం చేసిన బీఆర్‌ఎస్

డబుల్ బెడ్ రూంల పేరుతో పేదలను బీఆర్‌ఎస్ మోసం చేసిందని నాయకులు ఆరోపించారు. కేవలం పార్టీ నాయకులు,కార్యకర్తలకే ఇళ్లు,దళితబంధు పథకాలు ఇచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ తోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వి.అరుణ్, కె.మోహన్, ఎం.రాంజా, దివ్య, సుశీల, నాయకులు పార్టీ నాయకులు కేతావత్ రాజు నాయక్, ఎస్.రాజ్‌కుమార్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, సురేష్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రయోజనం

కందుకూరు: కాంగ్రెస్ పాలనతోనే పేదలకు అన్ని విధాల ప్రయోజనం చేకూరుతుందని ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎస్.పాండు, మాజీ ఉప సర్పంచులు జి.సుధాకర్‌రెడ్డి, ఎస్.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కందుకూరులో గాదె జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ చొరవతో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇందులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి.కృష్ణ, కె.రవీందర్, వెంకటేశ్‌గౌడ్, నాయకులు ఎస్.రాంరెడ్డి, ఎస్.జగన్, ఎస్.వీరారెడ్డి, కుమార్, జగదీష్, మహేందర్, శ్రీను, కారోబార్లు బాలరాజ్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

మురళీనగర్‌లో..

మాజీ సర్పంచ్ వి.శంకర్‌నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం.రాంసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో 23 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఎస్.వసంత్‌నాయక్, ఆర్.రామకృష్ణ, వి.గోరిభాయి పాల్గొన్నారు. –నేదునూరులో.. పంచాయతీ కార్యదర్శి రాజేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 111 మందికి మంజూరు పత్రాలు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ జి.శమంత, మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎ.పుష్ప, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.పాండురంగారెడ్డి పాల్గొన్నారు. –తిమ్మాపూర్‌లో.. పలువురికి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు ఎస్.నర్సింహ, ఎ.ఉదయ్‌కుమార్, జి.అంజయ్య, పి.ప్రశాంత్‌రెడ్డి, జి.జంగమ్మ, జి.పారేష్, య.శ్రీనివాస్, ఎం.మహేశ్, వి.శామలమ్మ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అల్మాస్‌గూడలో.. ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బడంగ్‌పేట్: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్.. అల్మాస్‌గూడ 2,3,5,24 డివిజన్లలో 21 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సభ్యుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డితో కలిసి ఆయన అందజేశారు. పలు ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు. 19వ డివిజన్ సాయినగర్ ఫేస్– 2లో ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మిశెట్టి మనోహర్ ఆధ్వర్యంలో ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు భానుప్రసాద్, గిరి, శివకుమార్, సరిత, అంజలి, సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన అవసరం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీతా మహాలక్ష్మి

దిల్‌సుఖ్‌నగర్: ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు, చిత్రాలేఅవుట్ వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ శరీర అవయవదాతల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లలను శనివారం అఖిల భారత శరీర అవయాదాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ సీతా మహాలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మీ మాట్లాడుతూ.. అన్ని దానాల కన్న అవయవదానం గొప్పదన్నారు. అవయదానం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రస్ట చైర్మన్ రామచంద్రారావు మాట్లాడుతూ.. మనం సమాజం నుండ ఎంతో కొంత పొందుతున్నామని తిరిగి సమాజానికి ఏం ఇస్తున్నామని ప్రశ్నించుకుంటే చాలా మందికి సమాధానం దొరకదన్నారు. మనం చనిపోయిన తర్వాత మన శరీరాన్ని దానం చేస్తే పది మందికి మేలు జరుతుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ సభ్యులు అప్పారావు జన్మదినం సందర్భంగా సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రాసేనారెడ్డి, రావుల నర్సింహారెడ్డి, పి. అంజయ్య, రజని, శ్రీనివాస్‌రావు, గంగాధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, జనార్దన్, అంజల్‌రావు, అంబరీష్, సత్యనారాయణ, గోవర్ధన్, బాల్‌రెడ్డి, సబితారెడ్డి, స్వర్ణలత, శైలజ, వెద సంహిత పాల్గొన్నారు.

వరదనీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి



వరదనీటి నిల్వ ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

చాదర్‌ఘాట్: వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వరదనీటి నిల్వల పాయింట్లు గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ షఫీయుద్దీన్ సూచించారు. శనివారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వరద నిల్వల పాయింట్లను పరిశీలించి మాట్లాడారు. డివిజన్ ముంపు ప్రాంతంలో ఉందని నీరు నిలిచి గుంతలు ఏర్పడి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.వరద నిల్వల పాయింట్ల మరమ్మతుల కోసం రూ. 25 లక్షల ఎమ్మెల్యే నిధులు కేటాయించారన్నారు. నియోజకవర్గంలోనే ఓల్డ్‌మలక్‌పేట అభివృద్ధిలో ముందుందన్నారు.

పార్కు నిర్వహణ దివ్యాంగులకే ఇవ్వాలి



మాట్లాడుతున్న దివ్యాంగ సంఘాల నాయకులు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని జాతీయ వికలాంగుల పార్కు నిర్వహణ దివ్యాంగులకు ఇవ్వాలని రాష్ట్ర ఇందిరా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు బి.రామచంద్రయ్య అన్నారు. మలక్‌పేటలోని జాతీయ వికలాంగుల పార్కులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల నుంచి అమ్‌షా అనే సంస్థకు నిర్వహణ బాధ్యతలు ఇస్తున్నారని, టెండర్లు వేయకుండా రెన్యువల్స్ ద్వారా నిర్వహణ ఇస్తున్నారని, టెండర్స్ వేయకుండా రెన్యువల్స్ ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. నిర్వహణ చేస్తున్న సంస్థ ఎలాంటి సౌకర్యాలు కల్పించటం లేదని సంవత్సరానికి లక్షల రూపాయలు కాంట్రాక్ట్ ఇస్తున్నప్పటికి వికలాంగులకు ఉపయోగం లేకుండా పోతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి టెండర్స్ వేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అంధుల సంఘం కార్యాచరణ సమితి అధ్యక్షుడు పీవీ రావు, నర్సింగ్‌రావు, నరేష్ పాల్గొన్నారు.

'అభివృద్ధిని అడ్డుకుంటున్న అధికారులు'

సైదాబాద్: నగరంలోనే అతి పెద్ద మురికివాడల్లో ఒకటైన సింగరేణి కాలనీలో అభివృద్ధి పనులు జరగకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఐఎస్‌సదన్ డివిజన్ సీపీఐ కార్యదర్శి షేక్ మహమూద్ ఆరోపించారు. శనివారం ఆయన సింగరేణి కాలనీలో పర్యటించి మాట్లాడారు. ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీ గుడిసెల ప్రాంతంలో 2007లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 56 బిల్డింగ్‌లలో 1792 ఇళ్లను వాంబే గృహ సముదాయాల పేరిట నిర్మించారని అయితే ఆ తర్వాత రువాత ఏ ప్రభుత్వంలోనూ సింగరేణి కాలనీ వాంబే గృహ సముదాయాల వద్ద ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదన్నారు. వాంబే గృహ సముదాయాలలో నివసించే వారు, గుడిసెవాసులు పలుమార్లు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గృహ సముదాయాల వద్ద గత గణేష్ నిమజ్జన ఉత్సవ సమయంలో నిర్మించాల్సిన సీసీ రోడ్డును నిర్మించకుండానే కాంట్రాక్టర్‌కు అధికారులు బిల్లులు చెల్లించారని స్థానిక కార్పొరేటరే ఆరోపించటం సింగరేణి కాలనీపై అధికారులకు ఎంత చిన్నచూపు ఉందో తెలుస్తుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సింగరేణి కాలనీలోని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

నేడు మనం సైతం.. దేశం కోసం

మన్సూరాబాద్: సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్ నుంచి అష్టలక్ష్మి ఆర్చి వరకు మనం సైతం.. దేశం కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశభక్తితో కూడిన ప్లేకార్డులతో తిరంగా ర్యాలీ ఉంటుందని యువత భారీ సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, క్లెం నవజీవన్‌రెడ్డి, నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, బండారి భాస్కర్, గుండె కిరణ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్‌పై దాడి

హయత్‌నగర్: ట్రాన్స్‌జెండర్‌పై ఓ యువకుడు దాడి చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం కుంట్లూర్‌లో నివసించే సంపత్ నిఖిత అనే ట్రాన్స్‌జెండర్ మన్సూరాబాద్‌కు చెందిన శ్రీను అనే యువకుడితో గత నాలుగేళ్లుగా సహజీవనం చేస్తోంది. అతడి ప్రవర్తనతో నచ్చక నిఖిత 10 నెలలుగా అతడి నుంచి విడిపోయి వేరుగా ఉంటుంది. శుక్రవారం అర్ధరాత్రి నిఖిత ఇంటికి వచ్చిన శ్రీను ఆమెతో వాగ్వాదానికి దిగాడు. మాటామాటా పెరిగి ఆమెపై కుర్చీతో దాడి చేశాడు. రాయితో కిటికీ అద్దం పగులగొట్టి స్కూటీకి నిప్పుపెట్టి పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం



ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు.శనివారం నిర్వహించిన ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం చేసేందుకు త్వరలోనే డివిజన్ పార్టీ అధ్యక్షులతో పాటు బ్లాక్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులను నియమించనున్నట్లు తెలిపారు.రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధ్యక్షులకు పార్టీ పరంగా పాధాన్యం ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ విధానాలకు ప్రజల్లోకి తీసుకువెళ్లేలా కృషి చేయాలన్నారు. కష్ట పడేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శివసేనారెడ్డి, ధారాసింగ్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, నాయుకులు మిద్దెల జితేందర్, ఉప్పలి శ్రీనివాస్‌గుప్తా, భాస్కర్‌యాదవ్, వజీర్‌ప్రకాశ్‌గౌడ్, లక్ష్మీప్రసన్న, చలకాని వెంకటేశ్‌యాదవ్, సుజాత రెడ్డి, కిషోర్‌గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నర్సింహ్మా యాదవ్, మంజులారెడ్డి పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: తరుచూ పొంగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ల స్థానంలో కొత్త లైన్ ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్–2లో నూతనంగా నిర్మించే పైప్‌లైన్ల పనులను ఆయన శనివారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని ఈ సమస్యను తీర్చేందుకు పాత పైప్‌లైన్లను తొలగించి నూతన లైన్లు వేస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్‌రెడ్డి, ధన్‌రాజ్, సురేష్‌కుమార్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.